# జన్మభూమి రుణం తీర్చుకునే అవకాశం దక్కింది

## పేర్ని నాని సూచన మార్పుకు నాంది

● కరోనా విపత్తులో భవన నిర్మాణ కార్మికులకి, పేదలకి, వారియర్స్ కు అండగా ● 30 నెలల్లో 15 ప్రభుత్వ మరియు 08 ప్రవేటు ప్రాజెక్ట్స్ పూర్తి ● 11 రోజులు 1500 కి. మీ. హిమాలయ సాహసయాత్ర ● స్మార్ట్ హెూమ్స్ నిర్మించే యోచన ● కేరళలో జీడిపప్పు ఫ్యాక్టరీ లీజుకు నడుపుతూ శ్రీరామనవమికి మచిలీపట్నం వచ్చాను.

### ప్రత్యేక ఇంటర్వ్యూ లో పోతిరెడ్డి ప్రాజెక్ట్స్ అధినేత శ్రీరామ పవన్ ధీర్ శానం















ఒక రోజు పేర్ని నాని చేసిన సూచన ఆలోచన కలిగించింది. విద్యార్హత ఉండి తెలివితేటలు వున్న నీలాంటి యువకులు జన్మభూమికి సేవ చేస్తూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలి. ఎక్కడో ఇతర రాష్ట్రాల్లో చేసే సేవలు ఇక్కడ చేస్తే గుర్తింపు ఉంటుంది...అంటూ చేసిన మాటలు ఆలోచన కు బీజం వేశాయని పోతిరెడ్డి ప్రాజెక్ట్స్ అధినేత శ్రీరామ్ పవన్ ధీర్ తెలిపారు. ఎం బి ఎ లో గోల్డ్ మెడల్ సాధించి... ప్రపంచ స్థాయిలో గుర్తింపు కలిగిన ఫ్యాక్టరీలకి ఇంచార్జి గా పనిచేసి, సుమారు 10 దేశాలలో తమ కంపెనీ తరుపున వ్యాపారం నిర్వహించి, తన సొంత సంస్థలని స్థాపించి, కరోనా వంటి విపత్తులో సైతం ప్రాణాలకు తెగించి పోలీస్, పారిశుధ్య కార్మికులు, డాక్టర్స్, సచివాలయ సిబ్బంది, పలు ప్రభుత్వ ఉద్యోగులకు మాస్క్ లు, పేస్ షీల్డ్స్, గ్లౌజు లు ఉచితంగా పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్న పవన్ ధీర్ ను కలం కౌంటర్ దినపత్రిక ప్రతినిధి చేసిన ప్రత్యేక ఇంటర్వ్యూ లో ఇంకా ఏమన్నారో చూద్దాం.

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

**కరోనా లో సైతం అండగా ...** మచిలీపట్నం వచ్చిన కొద్ది రోజులకి కరోనా మహమ్మారి ప్రారంభమైంది. కరోనా మోదలైన 07 రోజులకే బందరు ప్రజలకి మోట్టమోదటి ఫేస్ షీల్డ్, గ్లౌజులు తెచ్చి పోలీస్ శాఖ, మున్సిపల్ కార్మికులు, వైద్య శాఖ.. ఇలా సుమారు 15 ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నా సొంత నిధులు 8 లక్షలు, నా స్నేహితుల సహకారం 4 లక్షలు సుమారు 12 లక్షలతో మన మచిలీపట్నానికి, ఇక్కడి ప్రజలకి సేవ చేసే శక్తి దేవుడు కల్పించాడు. కరోనా మోదలైన 15 రోజుల్లో కరోనా నియంత్రణ కు అవసరమైన ఎన్ –95మాస్క్ లు, ఫేస్ షీల్డ్స్, గ్లౌసులు కిట్లు,ప్రతీ గ్రామ/వార్డు సచివాలయ పరిధిలో 750–1000 మందికి పేర్ని నాని ఆధ్వర్యంలో పంపిణీ చేసాము. బెంగుళూరు నుంచి నాణ్యత, తక్కువ ధరకు నా మిత్రులు సహకారం తో కిట్లు తెచ్చాను. కరోనా విపత్తు సమయంలో ఏదో ఒక రూపంలో బందరులో ఉన్న ప్రతీ ఒక్కరికీ నా నుండి ఒక చిన్న క్లాత్ మాస్కైనా సాయంగా వెళ్ళటం నా జన్మభూమి రుణం తీర్చుకునే అవకాశంగా భావించి అండగా నిలిచాను. ప్రజలందరూ భయభ్రాంతులకి గురవుతూ, ప్రాణాలని అరచేతులలో పెట్టుకుని బ్రతుకుతున్న సమయంలో వాళ్ళకి ధైర్యమిచ్చే మంచి పనులు చేస్తూ, రాత్రి, పగలు, తమ ప్రాణాలని, కుటుంబాలని పణంగా పెట్టి ప్రజలకి సేవ చేసిన కరోనా వారియర్స్ కి ఒక అండగా నిలబడే అవకాశం నాకు దొరకటం దైవ నిర్ణయంగా, నా పూర్వ జన్మల పుణ్యంగా భావిస్తున్నాను.

**హిమాలయ సాహసయాత్ర మరువలేనిది....** నేను, సాఫ్ట్ వేర్ ఇంజినీరు అయిన నా సతీమణి విజయలక్ష్మి కలిసి చేసిన హిమాలయ సాహసయాత్ర జీవితం లో మరువలేనిది. 11రోజులు 1500 కి. మీ. హిమాలయ పర్వతం ప్రపంచంలోనే ఒక మనిషి మోటారు బైకుతో వెళ్ళగల్గిన అత్యంత ఎత్తైన 18,000 అడుగులకి చేరుకున్నాము. ఎముకలు కొరికే చలి, మరో వైపు కొండచరియలు విరిగి పడుతుంటే రహదారి క్లియర్ చేస్తున్నారు. ఈ యాత్రలో విశేషాలు వర్ణించలేనంత. భారత దేశ ఆయుర్వేద మందుల పరిశ్రమలకు మూలికలను అందించే పెన్నిధిగా హిమాలయాలకు పేరుంది. కాశ్మీర్ ప్రాంతంలో అరుదైన జాతుల జంతువులు, తులిప్ తోటలు, రకరకాల వృక్షజాతులు చూసాం. కార్గిల్, నుబ్రా వ్యాలీ, చైనా సరిహద్దు ప్యాంగోంగ్ సరస్సు , లే–లడఖ్, శ్రీనగర్, వంటి ఎన్నో ప్రత్యేకత లు కలిగిన ప్రదేశాలు చూసాం. హిమాలయాలు చుట్టూ నివాసం ఉంటున్న కుటుంబాలు భాధలు వర్ణనాతీతం. రోడ్లు లేవు. ఎముకలు కొరికే చలి. తినడానికి సరైన తిండి లేదు. తాగు నీరు లేదు. కనీస సౌకర్యాలు లేవు. అయితే వారితో మాట్లాడినప్పుడు కష్టాల్లో సైతం సంతోషం గా జీవనం సాగిస్తున్న తీరు మాలో సంతోషం నింపింది. మేము సాహస యాత్ర అనుకున్నది అక్కడి ఎందరో ప్రజల నిత్య జీవన విధానమని అర్ధమైంది చివరకు. హిమాలయాలతో పాటూ వారి జీవితాలు ఎంతో గొప్పవని అభిప్రాయంతో బందరొచ్చాము. మాకు సాహసమైనవి – వారికి సావాసాలవి..

**చిన్న వయస్సులోనే ఒక మంచి కాంట్రాక్టరుగా ....** కృషి ఉంటే మనుషులు ఋూషులవుతారన్న నానుడికి నాకు ఇష్టం. అతి చిన్న వయస్సులోనే జిల్లాలో ఎవరు చేయ్యనటువంటి చరిత్రలో నిలిచిపోయే ప్రజలకి ఎంతో మేలు చేసే భవన నిర్మాణాలు చేసే అవకాశం వచ్చింది నేను పుట్టిన బందరులో. బందరు మండలంలో సుమారు 3.65 కోట్ల అభివృద్ధి పనులలో మా సంస్థ పోతిరెడ్డి ప్రాజెక్ట్స్ భాగస్వామి అవ్వటమే కాకుండా రికార్డ్ రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేసింది. కేవలం 30 నెలల్లో, 15 ప్రభుత్వ ప్రాజెక్ట్స్ మరియు 08 ప్రవేటు ప్రాజెక్ట్స్ నిర్మించటం ఒక క్రొత్త చరిత్ర కు పునాది, సరి క్రొత్త రికార్డులకి నాంది. ఎం ఎల్ ఎ పేర్ని నాని సహకారం తో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రం, కార్ డ్రైవింగ్ ట్రాక్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వంటి మరికొన్ని నిర్మాణం చేస్తున్నాను. ఇవి అన్నీ ప్రజలకు సేవలంధించేవి కావడం తో జన్మభూమి సేవలో సంతృప్తి కలిగింది.నీలాగా అత్యంత వేగంగా – నాణ్యతగా నిర్మాణాలని పూర్తిచెయ్యటం నేను చూడలేదని జిల్లా కలెక్టర్ జె.నివాస్ గారు, జిల్లా ఇంజినీరు శ్రీనివాస్ గారు లాంటి ప్రముఖులు మెచ్చుకోవటం మా పనిపై మాకున్న భక్తి – శ్రద్ధలకి నిదర్శనం.

**రాబోయే రోజుల్లో స్మార్ట్ హెూమ్స్ నిర్మించే యోచన ....** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు, మధ్యతరగతి వారికీ సొంత ఇంటి కల నెరవేరుస్తోంది. అయితే మచిలీపట్నం లో మధ్యతరగతి వారికీ ప్రత్యేక తరహాలో నిర్మించే స్మార్ట్ హెూమ్స్ లక్ష్యం గా నాణ్యత లో రాజీ లేకుండా అన్ని వసతులతో నిర్మాణాలు చేయాలని భావిస్తున్నాను. బందరులో ఎంతవరకు స్మార్ట్ హెూమ్స్ చేయగలమో అధ్యయనం చేస్తున్నాము. మనతో పాటు పది మందికీ మంచి జరగాలని చేసే పనులలో మనసా, వాచా, కర్మణా కష్టపడే యువతకి దేవుడు తోడవుతాడు, ఎన్ని అడ్డంకులొచ్చినా విజయం సాధిస్తారని నా నమ్మకం.






















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com